# నేపాల్ పరిస్థితి మంథనిలో రాకుండా చూడాలి

- పోలీసులు మారాలి.. ప్రజల కోసం పని చేయాలి...
- హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**శెనార్తి మీడియా, మంథని :**

పోలీసుల పని విధానం మార్చుకోవాలని, అధికార పార్టీ నాయకుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ అన్నారు. గురు వారం మంథనిలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతిని ధులను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించే హక్కు ఉందని హైకోర్టు తీర్పు ఇచ్చిన విష యాన్ని గుర్తు చేశారు. మంథని నియోజక వర్గంలో పోలీసుల అరాచకాలు పెరిగిపోతు న్నాయని, మారక పోతే మంథని నుంచే ప్ర ళయం మొదలవుతుందని హెచ్చరించారు.

**పోలీసులు మారాలి**

సోషల్ మీడియా విషయంలో పోలీ సు లు, ప్రభుత్వం అత్యుత్సాహం చూపిస్తోం దని, ఇప్పటికే అనేక మందిపై కేసులు నమోదు చేశారని మాజీ ఎంఎల్ఏ మధు దుయ్యబట్టారు. నేపాల్‌లో యువత 'మా ఆకలి తీర్చాలని, ప్రభుత్వం ఆలోచన చేయ డం లేదని, మా ఆశీస్సులతో విలాసాలు గడుపుతున్నారని' సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అది జీర్ణించుకోలేని ప్రభు త్వం ఆంక్షలు పెట్టిందని, కానీ ప్రస్తుతం అక్కడ ఎలాంటి పరిస్థితులను ప్రభుత్వం ఎదుర్కొంటుందో మనం చూస్తూనే ఉన్నా మన్నారు. అలాంటి పరిస్థితి మంథనిలో పునరావృతం కాకుండా పోలీసులు, ప్రభు త్వం, ముఖ్యంగా మంథని ఎమ్మెల్యే కండ్లు తెరువాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. సోషల్ మీడియాలో నల్లబాలు అలి యాస్ శశిధర్ అనే వ్యక్తి 'కాంగ్రెస్ పాలన రాష్ట్రానికి చీడపురుగులాంటిదని' వ్యాఖ్యాని స్తూ పోస్టు పెడితే అతనిపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని, ఈ విషయంలో హై కోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. హైకోర్డు తీర్పుతో మంథని పోలీసుల్లో కూడా మార్పు రావాలన్నారు. భారత రాజ్యాంగం మాత్రమే మీకు ఉద్యో గాలు ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మో, రేవంత్ రెడ్డో, దుద్దిల్ల శ్రీధర్‌బాబో మీకు ఉద్యోగాలు ఇవ్వలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు.

**హామీలను నెరవేర్చడంలో విఫలం**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫల మైందని, 420 హామీలకు మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే యూత్, మహిళా, రైతు డిక్లరేషన్‌ల గురించి ఆలోచన చేయడం లేదని బీఆర్ఎస్ మాజీ ఎంఎల్ఏ మధు అన్నారు. వృద్ధులు, విక లాంగులు పింఛన్ పెంపు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. మంథని నియోజక వర్గాన్ని సింహబాగం మంథని ఎమ్మెల్యేగా ఆయన తండ్రి పాలించారని, ప్రస్తుతం ఎంఎల్‌ఏగా ఉన్న శ్రీధర్ బాబు గెలిచి 21 నెలలు గడిచినా ఈ ప్రాంతంలో 21 కార్య క్రమాలు చేయలేదని, 21 మందికి ఉద్యోగాలు ఇప్పించలేదని విమర్శించారు. యూరియా కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారని, యూరియా బస్తాలను కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి రైతులను గోస పెడుతున్న దుద్దిళ్లపై కేసు పెట్టాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులో చిన్నారి అంత్యక్రియలు

- శంకరపట్నం మండలం కన్నాపూర్ లో హృదయాలను ద్రవింపజేసిన ఘటన
- శ్మశాన వాటికలో సౌకర్యాల లేమిపై గ్రామస్తుల ఆందోళన




**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మం డలం కన్నాపూర్ గ్రామంలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ఓ చిన్నారి మృతితో ఆ కుటుంబమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రా మంలోని శ్మశాన వాటికలో కనీసం విద్యుత్ దీపాలు లేకపోవడంతో సెల్ ఫోన్ లైట్ల వెలుతురులో అంత్యక్రియలు జరిపించిన ఘటన గ్రామస్తులను కలిచి వేసింది. వివరాలిలా ఉన్నాయి. కన్నాపూర్ గ్రామంలోని మూడు నెలల చిన్నారి అనారోగ్యంతో కన్నుమూయగా కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆ బాధను దిగమిం గుకుంటూనే రాత్రి వేళ 8 గంటల ప్రాంతంలో స్థానిక శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరి పించేందుకు వెళ్లారు. అప్పటికే పుట్టెడు దు:ఖంలో ఆ కుటుంబాన్ని అక్కడి భ యానక పరిస్థితి ఆ కుటుంబాన్ని మరిం త కుంగదీసింది. ఓ వైపు వర్షం.. మరో వైపు చిమ్మని చీకటి ఆ కుటుంబాన్ని మరింత వేదనకు గురి చేసింది. శ్మశాన వాటికలో కనీసం విద్యుత్ దీపాలు లేకపోవడంతో అంత్యక్రి యలు నిర్వహిం చడం కష్టతరంగా మారింది. అక్కడికి వచ్చిన బంధువు లంతా గొడుగులు పట్టు కొని తమ సెల్ ఫోన్ లైట్లు ఆన్ చేయగా, ఆ వెలుతు రులో అంత్యక్రియలు జరిపిం చారు. ఒకవైపు పసిపాప మృతితో కుటుంబం తల్లడిల్లుతుండగా, మరోవైపు శ్మశానవా టికలో సౌకర్యాల లేమి ప్రజల మనసును కలచివేసింది. చిన్నారి అంత్యక్రియలు జరిగిన వేళ ప్రతి ఒక్కరూ కన్నీరు మున్నీ రయ్యారు. గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, "కనీసం శ్మశానవాటికలో విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడం చాలా బాధాకరం. ఇలాంటి పరిస్థితులు రాకూడదని అధికారులు, పాలకులకు విన్నించారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

**శెనార్తి మీడియా, రామగిరి :** సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేశారు. గురు వారం ఓసీపీ – 2లో ఈపీ ఆపరేటర్ సంధి శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నెలకు సరిపడా సరుకులు అందజేసి సేవాభావాన్ని తెలియజేశారని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు విరగోని సంతోష్, బుడిగే క్రాంతి, మంద సురేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, సందీప్, చిరంజీవి, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతకు సన్మానం



**శెనార్తి మీడియా, రామగుండం:**

టీచర్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'బెస్ట్ టీచర్' అవార్డు అందుకున్నరెయిన్ బో స్కూల్ సీనియర్ ఉపా ధ్యాయులు పీఎస్ అమరేందర్ ను గురు వారం నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్ సభ్యులు శాలువాలు, పూలమాల లతో సన్మానించారు. సీనియర్ కళాకారులు దామెర శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మల్లవొజ్జుల వంశీ, దయానంద్ గాంధీ, కార్మిక సంఘ నాయ కులు సీహెచ్ ఉపేందర్, మ్యాజిక్ రాజా, చంద్రపాల్, మూల శంకర్, విజయ్, మ్యాజిక్ హరి, నాగభూషణ్, గుమ్మడి పెద్దులు తో పాటు జబర్దస్త్ ఫేమ్, యూ ట్యూబ్ స్టార్ వర్షిణి పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైద్య శిబిరాలు




**శెనార్తి మీడియా, జమ్మికుంట:**

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో డాక్టర్ బిందు ఆధ్వ ర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 58 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. జ్వర లక్షణాలు కనిపించిన ఐదుగురి రక్త నమూనాలను సేకరిం చి ల్యాబ్‌కి పంపించారు. మాచనపల్లి గ్రామంలో డాక్టర్ దిలీ ప్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 113 మందికి మందులు ఇచ్చారు. ఐదుగురి రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కి పంపించారు. అలాగే జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని ధర్మారం ఎస్సీ కాలనీలో డాక్టర్ ఝాన్సీ ఆధ్వర్యంలో నిర్వ హించిన శిబిరంలో 52 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు. వారిలో ఐదుగురి రక్త నమూనాలను పరీక్షల కోసం పంపించారు. అనుమాండ్లపల్లి కాలనీలో డాక్టర్ సంధ్యా రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 86 మందిని పరీ క్షించారు. వారిలో ఇద్దరిని జ్వర పీడితులుగా గుర్తించి నమూ నాలను సేకరించారు. ఈ శిబిరాలలో రక్తపోటు, మధుమేహం వంటి అసంక్రామక వ్యాధుల పరీక్షలు కూడా నిర్వహించి, అవ సరమైన మందులు అందించారు. శిబిరాలకు వచ్చిన ప్రజలకు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మలేరియా, డెంగీ, చికున్‌గున్య వంటి సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, లక్షణాలు, పరిసరాల పరిశుభ్రత, డ్రైడే నిర్వహణపై అవగాహన కల్పించారు. మహిళ లకు ఆరోగ్య మహిళా కార్యక్రమంపై సూచనలు ఇచ్చారు. దోమల నివారణ చర్యలు, కాట్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిందు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ దిలీప్‌కుమార్, డాక్టర్ ఝాన్సీ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సదానందం, ఏఎన్‌ఎంలు రజిత, సావిత్రి, సరళ, కవితతో పాటు ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పత్రాల పంపిణీ

**శెనార్తి మీడియా, మంథని :**

ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో గురు వారం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ప్రతి లబ్ధిదా రుడు త్వరలోనే సొంత ఇంటిలో ఆనందంగా జీవించ నున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లలిత, ఎంపీఓ, గ్రామ కార్యదర్శి శ్రీధర్, కల్వచర్ల గ్రామ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, జంగిలి తిరుపతి, రెండ్ల కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

- ఎస్ఐ బోయిని సౌజన్య

**శెనార్తి మీడియా, బెజ్జంకి:**

"ప్రతి యువకుడు సంవత్సరానికి కనీసం ఒక్క మొక్కనైనా నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వా ములు కావాలి" అని ఎస్ఐ బోయిని సౌజన్య అన్నారు. బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వద్ద మొక్కల నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పర్యావరణ కాలుష్యం నివారణకు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని మానుకోవాలని, జ్యూట్ బ్యాగులు వాడాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లలో వేడి పదార్థాలు పెట్టడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఇలాంటి చర్యలకు పాల్పడితే హోటల్ యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, గ్రామ ప్రముఖులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వర్షంలోనూ విధులపై అంకితభావం

- పారిశుధ్య కార్మికుల సేవలకు కితాబు



**శెనార్తి మీడియా, బెజ్జంకి:**

"వర్షాన్ని సైతం లెక్క చేయకుండా విధుల్లో నిమగ్నమవుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు భేష్" అంటూ ప్రజలు ప్రశంసలు కురిపించారు. మండల కేంద్రంలోని కాలేజీ రోడ్డులో ఈ రోజు సాయంత్రం వర్షంలోనూ పారిశుధ్య కార్మికులు శ్రమించటం చూసి వాహనదారులు, బాటసారులు ఆశ్చర్యానికి గురయ్యారు. విధుల పట్ల చూపిన అంకితభావం అందరినీ ఆకట్టుకోవడంతో, అక్కడి ప్రజలు కార్మికుల సేవలను అభినందించారు.

## గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలి

- తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి: ఎల శేఖర్ బాబు

**శెనార్తి మీడియా, బెజ్జంకి:** "గ్రూప్–1 పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్తిగా విఫలమైందని, నైతిక బాధ్యత వహించి టీజీపీఎస్సీ చైర్మన్, సభ్యులు వెంటనే రాజీనామా చేయాలి అని బీఆర్ఎస్ మానకొండూరు నియో జకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు డిమాండ్ చేశారు. ప్రభు త్వానికి చిత్తశుద్ధి ఉంటే పరీక్షల్లో అవ కతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని కోరారు. జీవో నెం. 29 రద్దు చేసి, హైకోర్టు సూచించి నట్లు గా సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ కమిష న్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ జరపాలని విన్నవించారు. లేనిపక్షంలో ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదని, అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# 13న జాతీయ లోక్ అదాలత్

- కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- సీపీ అంబర్ కిషోర్ ఝా




**శెనార్తి మీడియా, రామగుండం :**

రాజీ మార్గం రాజమార్గమని, కక్షలతో సాధించేది ఏమి లేదని, రాజీ పడితే ఇరువురూ గెలిచినట్లేనని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురు వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 13న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అ దాలత్ ద్వారా సత్వర న్యాయం లభిస్తుం దన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసు లు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కు టుంబపరమైన నిర్వాహణ, వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ బకాయిలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ తదితర కేసులు రాజీకి అనువైనవన్నారు. చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు. అలాగే కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, కాని స్టేబుళ్లు రాజీపడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ పడేలా అవగాహన కల్పించాలన్నారు.

## మానసా దేవిని దర్శించుకున్న హీరో శ్రీకాంత్



**శెనార్తి మీడియా, గన్నేరువరం:**

కాసింపేటలోని మానసా దేవి అమ్మవా రిని సినీ హీరో శ్రీకాంత్, యాక్టర్ భూపా ల్ రాజ్, ప్రొడ్యూసర్ విజయ్ గురువారం దర్శించుకున్నారు. అనంత రం అమ్మవా రికి ప్రత్యేక పూజలు చేసి ముడుపు కట్టా రు. వారికి అర్చకులు అమరనాథ్ శర్మ మహా ఆశీర్వాదం ఇచ్చారు. ఆలయ కమి టీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. అమ్మవారి చిత్రపటం అందజేశారు. కార్యక్రమం లో బద్దం తిరు పతిరెడ్డి, సింగిరెడ్డి లచ్చి రెడ్డి, కర్నే చంద్రయ్య, బద్దం రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు వింధ్యావాలీ విద్యార్థులు

**శెనార్తి మీడియా, కరీంనగర్:** కరీంన గర్ అర్బన్ జోన్ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి వింధ్యావాలీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల కు ఎంపికయ్యారు. వాలీబాల్ విభాగం లో ఎం. అభిరామ్ (అండర్ 17), కె. నరసింహ భార్గవ్ (అండర్ 14) ఎంపి క కాగా, అండర్ 17 కబడ్డీలో డి. మని తేజ, పి. సాయి తేజ అర్హత సాధించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు, వైస్ చైర్మన్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి. ప్రశాంత్, ఉపాధ్యాయులు అభినందించారు.



## ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ

**శెనార్తి మీడియా, గన్నేరువరం:** ఫోటోగ్రాఫర్లు తమ ప్రొఫెషన్‌లో తాజా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫోటో & వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి పిలుపునిచ్చారు.ఈనెల 19 నుంచి 21 వరకు హైదరాబాద్ నార్సింగ్‌లోని ఓ ఎం కన్వెన్షన్ హాల్‌లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో వాల్ పోస్టర్‌ను గురువారం గన్నేరువరం మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ ఎక్స్ పో ద్వారా మార్కెట్లోకి వచ్చిన కొత్త అప్‌డేట్స్, ఎడిటింగ్ టెక్నిక్స్‌తో పాటు పలు వినూత్న అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, జిల్లా కోశాధికారి మధుసూదన్ గౌడ్, పీఆర్వో పురం విక్ర మ్, కార్యవర్గ సభ్యులు ఇనుకొండ దత్తాద్రి, మఠం దుర్గప్రసాద్, గన్నేరువరం మండల అధ్యక్షుడు రాపోలు సతీష్, ఉపాధ్యక్షుడు ఇనుకొండ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జీల వెంకటేశ్, కోశాధికారి వేముల రాములు, బూర తిరుపతి, రఘువరన్, నాగరాజు, మఠం ఆంజనేయులు, తిరుపతి, గంగాధర మహేందర్ పాల్గొన్నారు.



# ఇన్వెస్టిచర్ కార్యక్రమం ప్రాధాన్యం: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**శెనార్తి మీడియా, మంచిర్యాల :** విద్యా సంవత్సరంలో ఇన్వెస్టిచర్ కార్యక్రమం ఒక ముఖ్య ఘట్టమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. హాజీపూర్ మండలం గుడిపేట కేంద్రీయ విద్యాలయంలో జరిగిన ఇన్వెస్టిచర్ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన నాయకత్వం ఒక బాధ్యత గల అధికారమని, నిజాయితీ, పట్టుదల, సేవా దృక్పథం ద్వారా సమాజాన్ని ప్రభావితం చేయగలరని తెలిపారు. నాయకత్వం అధికారం కోసం కాదని, సేవ కోసం అని చెప్పారు. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో రాణించాలని, సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

సరైన నిర్ణయం తీసుకోవడంలో సామాన్యుడికి, నాయకుడికి తేడా ఉంటుందని, పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు అనేక భాషలు మాట్లాడగలరని, ఈ డైవర్సిటి వల్ల ఇన్నోవేషన్, నాలెడ్జ్ పెంపొందుతుందని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని, మంచి నిర్ణయాలు తీసుకుంటే సామర్థ్యం పెరుగుతుందని వివరించారు.

పాఠశాల ఎన్నికల ద్వారా ఎంపికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, ఇతర విద్యార్థి నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. యువ నాయకులను అభినందించిన కలెక్టర్ క్రమశిక్షణ, నైతికత, సేవాభావం పాటిస్తూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజాస్వామిక భావనలు, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడంలో సహాయపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఒప్పించి.. మెప్పించి..సురక్షిత ప్రసవం..

- డెలివరీకి రానంటూ నిండు గర్భిణీ నిరాకరణ..
- బ్రతిమిలాడి తీసుకెళ్లిన వైద్య బృందం..
- సురక్షితంగా మగబిడ్డకు జన్మనిచ్చిన ఆదివాసీ మహిళ..



**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:** ప్రసవ వేదన భయం..సిజేరియన్ చేస్తారేమో అనే భయంతో ఓ ఆదివాసీ నిండు గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రికి రావడానికి నిరాకరించింది.అయితే ఆ మహిళకు అవగాహన కల్పించి బ్రతిమిలాడి,బుజ్జగించి తీసుకురాగా.. ఆమె పండంటి మగబిడ్డకు జన్మనచ్చిన సంఘటన ఇది..

**వివరాల్లోకి వెళితే..**

ఆదిలాబాద్ రూరల్ మండలం దహిగుడ గ్రామానికి చెందిన ఓ నిండు గర్భిణికి డెలివరీ తేదీ వచ్చింది.ఈ క్రమంలో అంకోలీ పీహెచ్సీ వైద్య సిబ్బంది గత కొన్ని రోజుల ముందే వారి ఇంటికి వెళ్లి ప్రసవానికి రావాలని సమాచారం ఇచ్చారు.ముందస్తుగా సర్కారు ఆస్పత్రిలో ఉండాలని చెప్పినా.. వారు శ్రద్ధ పెట్టలేదు.ఈ క్రమంలో గురువారం ఆమె ఇంటికి వైద్య సిబ్బంది వస్తున్నారని తెలుసుకున్న గర్భిణీ తనను ఆస్పత్రికి తీసుకెళ్తారనే భయపడి.. ఓ పంట చేనులో దాక్కుంది.ఈ క్రమంలో పట్టువీడని డాక్టర్ సర్వరాజ్ వారి బృందం పక్కా సమాచారం తెల్సుకుని చేనులోకి వెళ్లి.. సర్కారు ఆస్పత్రిలోనే సురక్షిత ప్రసవాలు అవుతాయని అవగాహన కల్పించారు. అయినప్పటికీ ఆ గర్భిణీ మొండికేయడంతో.. బ్రతిమిలాడారు బుజ్జగించారు. ఎట్టకేలకు ఆమెను ఒప్పించి..మెప్పించి.. అంబులెన్స్ లో రిమ్స్ కు తరలించారు.కాగా అక్కడ గంటలోపే ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు.అపుడు ఆ కుటుంబం సంతోషం అంతా ఇంతా కాదు..అనంతరం వారు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో డాక్టర్ మొయిజుద్దీన్,శ్యామల,చంద్రకళ,జయ ఉన్నారు.





# పుష్కర ఘాట్ల పరిశీలన ప్రజల సౌకర్యాలపై కలెక్టర్ దృష్టి



**శెనార్తి మీడియా, మంచిర్యాల :** 2027 గోదావరి పుష్కరాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించేందుకు పుష్కర ఘాట్లను పరిశీలించామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం చెన్నూరు మండల కేంద్రంలోని పుష్కర ఘాట్‌ను తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఎంపీడీఓ మోహన్‌తో కలిసి ఆయన పరిశీలించారు. గత పుష్కరాలలో ఏర్పాట్లు, భక్తుల సంఖ్య, త్రాగునీరు, పార్కింగ్, తాత్కాలిక గదులు వంటి అంశాలపై అధికారులు వివరాలు చెప్పారని కలెక్టర్ తెలిపారు.

మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించిన కలెక్టర్, అమృత్ 2.0 పథకం, పాఠశాలల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా కొనసాగాలని ఆదేశించారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి వంటశాల, తరగతిగదులు, మధ్యాహ్న భోజన నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు.

విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ వంటి సదుపాయాలు కల్పించబడుతున్నాయని, మధ్యాహ్న భోజనంలో పోషకాహారాన్ని సకాలంలో అందిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల బోధనతో పాటు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### విశ్వకర్మ ట్రైనింగ్

# స్పోకెన్ అవగాహన..

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:** ఆదిలాబాద్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో గురువారం ఎంటర్ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ ట్రైనింగ్,స్పోకెన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ స్కిల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఈసీ) వారి ఆధ్వర్యంలో "ఇండియా స్కిల్ కాంపిటీషన్స్ 2025" అనే అంశంపై 50 రకాల నైపుణ్యాలపై ఎన్ఎస్ఈసీ డీపీఎం జాదవ్ రమేష్,శ్రీనివాస్ లు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం, వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, చంద్రకాంత్,క్రునాల్,స్వప్న, అనిత.తదితరులు పాల్గొన్నారు.



# అటవీ వీరులకు నివాళులు : జైపూర్ టీజీఫ్ డీసీ



**శెనార్తి మీడియా, మంచిర్యాల :** అడవుల రక్షణలో ప్రాణాలు అర్పించిన అటవీ అధికారులకు, సిబ్బందికి నివాళులు అర్పించారు. గురువారం అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా టీజీఫ్‌డీసీ ఆధ్వర్యంలో జైపూర్ నీలగిరి ప్లాంటేషన్‌లో కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ శ్రావణి మాట్లాడుతూ.. అడవుల రక్షణలో అందరూ భాగస్వాములు కావాలని, పర్యావరణానికి మేలు చేసే విధంగా సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ జె. నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు ఏర్పాట్లు...

- రైతులకు అవగాహన కార్యక్రమాలు...
- అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు...

**శెనార్తి మీడియా, మంచిర్యాల :** జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్, వ్యవసాయ అధికారి సురేఖ, సి.సి.ఐ. ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పత్తి పంటకు కనీస మద్దతు ధరను క్వింటాల్కు రూ. 8,110గా నిర్ణయించారని, గతంలో పోలిస్తే రూ. 589 పెంచినట్లు తెలిపారు. జిల్లాలో 1,61,193 ఎకరాలలో పత్తి సాగు జరిగి, 13.33 లక్షల క్వింటాళ్ల దిగుబడి అంచనా వేయబడిందని చెప్పారు. సి.సి.ఐ. ఆధ్వర్యంలో 4 పత్తి కొనుగోలు కేంద్రాలు, 11 జిన్నింగ్ మిల్లులు ప్రతిపాదించబడ్డాయని, ఒక్క రోజులో 20 వేల క్వింటాళ్లు కొనుగోలు చేసే అవకాశం ఉందని వివరించారు.

కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్, సి.సి.ఐ. శాఖలతో పాటు రైతుల ప్రతినిధులతో లోకల్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బరువులో ఎలాంటి తేడాలు లేకుండా వే-బ్రిడ్జ్‌లను పర్యవేక్షించాలని, రవాణా సమయంలో దళారుల జోక్యాన్ని అరికట్టి అవసరమైతే పి.డి. యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లుల్లో అగ్నిమాపక ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

అక్టోబర్ 1 నుండి 31 వరకు రైతు వేదికలలో పత్తి కొనుగోలు ప్రక్రియపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని సూచించారు. రైతుల ఫిర్యాదుల కోసం సి.సి.ఐ. వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

### మొలంగూర్‌లో అధికారుల విచారణ



**శెనార్తి మీడియా, శంకరపట్నం:** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన మరాటి రాజమ్మ భర్త ఐదు సంవత్సరాల క్రితం మరణించాడు. కుమారుడు పోషణ చేయకపోవడంతో 2024 డిసెంబర్‌లో ఆర్డీఓ వద్ద ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదు ఆధారంగా కుమారుడు నెలకు రూ.6,000 భరణం చెల్లించాలని ఆదేశించారు. అయితే గత మూడు నెలలుగా కుమారుడు భరణం చెల్లించడం లేదని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన విచారణలో రాజమ్మ తెలిపింది. ప్రస్తుతం ఆమె చిన్న కూతురి ఇంట్లో ఉంటోంది. విచారణలో డివిసి కౌన్సిలర్ పద్మావతి, మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత, సూపర్వైజర్ పద్మ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాములు, కానిస్టేబుల్ శ్రీధర్ రెడ్డి, హోంగార్డు ఆంజనేయులు పాల్గొన్నారు. రాజమ్మను ఫోన్ ద్వారా సంప్రదించగా, పండగ తర్వాత ఆర్డీవో కార్యాలయానికి హాజరవుతానని తెలిపింది. ఇకపై భరణం మొత్తాన్ని నేరుగా తన బ్యాంకు ఖాతాలో జమ చేయాలని సూచించారు.

### ట్రాక్టర్ల పట్టివేత



**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మట్టి రవాణా ఘటన వెలుగులోకి వచ్చింది. గొల్లపల్లి గ్రామానికి చెందిన చిన్నవేణి శ్రీను, సోమారం గ్రామానికి చెందిన కొనమళ్ళ మనోజ్ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో మట్టి రవాణా చేస్తుండగా కొత్తగట్టు శివారులో పట్టుబడ్డారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

**కేశపట్నంలో**

కేశవపట్నం గ్రామానికి చెందిన జుల సాయి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.